క్లుప్తంగా

విద్యార్థులు నైపుణ్యం పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న అప్పన్నగారి వెంకటరావు

వేములవాడఅర్బన్: పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులకు శనివారం ఇంపాక్ట్ ఆధ్వర్యంలో ఉచిత మోటివేషన్ తరగతులు నిర్వహించారు. ఇంపాక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అప్పన్నగారి వెంకటరావు మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుంచే నైపుణ్యం పెంచుకోవాలన్నారు. విద్యార్థులు అనుకుంటే ఏదైనా సాధిస్తారన్నారు. కార్యక్రమంలో ఇంపాక్ట్ డైరెక్టర్ తిరుపతి, ప్రిన్సిపాల్ పద్మజ, వైస్ ప్రిన్సిపాల్ శ్యామల, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులున్నారు.

జనజాతర సభకు తరలిన నాయకులు



కోనరావుపేట నుంచి తరలివెళ్తున్న నాయకులు

కోనరావుపేట: మండలంలోని అన్ని గ్రామాల నుంచి జనజాతర సభకు పెద్దసంఖ్యలో నాయకులు తరలివెళ్లారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ పిరోజ్‌పాషా ఆధ్వర్యంలో అన్నిగ్రామాల నుంచి వాహనాల్లో తరలివెళ్లారు. డీసీసీ ఉపాధ్యక్షుడు గంగాధర్, శ్రీనివాస్, రవీందర్, మల్లేశం, శోభన్, ఎల్లయ్య, తదితరులున్నారు.

శ్రీరామ దీక్షలు ప్రారంభం

కోనరావుపేట: మండలంలోని మామిడిపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీరామ దీక్షలు ప్రారంభమయ్యాయి. గ్రామానికి చెందిన 21 మంది శ్రీరామ భక్తులు మాలధారణ చేసి భక్తి శ్రద్ధలతో స్వామివారిని కొలుస్తారు. మాల ధారణ ధరించిన స్వాములకోసం దాతల సహకారంతో నిర్మించిన ఆశ్రమాన్ని అర్చకులు ఒక గదిని, ఆలయ కార్యాలయంగా మరో గదిని ఉపయోగిస్తుండటంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఆలయ ఆవరణలో నిర్మించిన కార్యాలయాన్ని, అర్చకుల గదినే వినియోగించుకొని ఆశ్రమాన్ని మాలధారణ ధరించిన భక్తులకు కేటాయించాలని కోరుతున్నారు.

అగ్నికి ఆహుతి



వీర్నపల్లి: మండలకేంద్రం నుంచి ఎల్లారెడ్డిపేటకు వెళ్లేదారిలో కంచర్ల శివారులో రోడ్డుకిరువైపులా నాటిన హరితహారం మొక్కలు అగ్నికి ఆహుతయ్యాయి. శనివారం అడవిలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పువేయగా అడవితో పాటు, హరితహారం మొక్కలు కాలిపోయాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అక్కడక్కడ హరితహారం మొక్కలు ఎండిపోవడం, పశువులు తినడం, కాలిపోవడం లాంటివి జరుగుతున్నాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

శిథిలావస్థలో పాఠశాల



కోనరావుపేట: మండలంలోని పల్లిమక్త ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. పాఠశాలలో ఐదు తరగతి గదులు ఉన్నా విద్యార్థులకు ఇబ్బందులు తప్పడంలేదు. వర్షాకాలంలో నీళ్లన్నీ పాఠశాలలో చేరి తరగతి గదుల్లోకి నీరుచేరుతోంది. గదులు శిథిలావస్థ కు చేరుకున్నాయి. ఇదే పాఠశాలలో అంగన్‌వాడీ కేంద్రం కూడా కొనసాగుతోంది. అంగన్‌వాడీ కేంద్రం లోపల భాగం పెచ్చులూడుతోంది. పాఠశాలకు నూతన భవన నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేయాలని ఎస్ఎంసీ చైర్మన్, విద్యార్థులు కోరుతున్నారు.

మాదిగలకు ద్రోహం చేస్తున్న కాంగ్రెస్

ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ద్రోహం చేస్తుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మణ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ మాదిగలతోపాటు బీసీలకు అన్యాయం చేసిందన్నారు. నాలుగు శాతం జనాభా లేని రెడ్లకు ఆరు స్థానాలు కేటాయించి 50 శాతం ఉన్న బీసీలకు రెండు స్థానాలు, మాదిగలకు ఏమి ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పునరాలోచించుకొని మూడు ఎస్సీ స్థానాల్లో మాదిగలకు రెండు సీట్లు కేటాయించాలని కోరారు.

ట్రాఫిక్‌తో తప్పని తిప్పలు

- ప్రధాన రహదారులపైనే వ్యాపారాలు
- రోడ్డు విస్తరణ చేపట్టినా ఆగని ఆక్రమణలు
- పట్టించుకోని అధికారులు



తెలంగాణ చౌక్ వద్ద ఇష్టానుసారంగా రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు

ముస్తాబాద్: మండలకేంద్రంలో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన కూడళ్లలో వాహనాలు ఇష్టానుసారంగా వెళ్తుండగా రోడ్డుపైనే దుకాణ యజమానులు వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ముస్తాబాద్ పట్టణం రోజురోజుకూ విస్తరిస్తోంది. అందుకు అనుగుణంగా రోడ్డు విస్తరణ పనులు చేపట్టినా వాహనచోదకులు నిబంధనలు అతిక్రమిస్తూ వాహనాలు పార్కింగ్ చేయడం, రాంగ్ రూట్‌లో వెళ్తున్నారు. దీనికి తోడు ప్రధాన రహదారిని ఆక్రమించుకొని దుకాణ యజమానులు సామన్లు పెడుతున్నారు.

ప్రమాదాలబారిన వాహనదారులు

మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో మలుపుల వద్దే తోపుడు బండ్లు, రహదారులపైనే దుకాణాల సామాన్లు ఉంచుతున్నారు. దీంతో సిద్దిపేట నుంచి పోతుగల్ రూట్‌లో వెళ్లేవారు ఇబ్బందులు పడుతున్నారు. పోతుగల్ నుంచి తెలంగాణచౌక్ వెళ్లే వాహనాలతోపాటు, కామారెడ్డి రూట్‌లో వెళ్లేవారు ప్రమాదాల బారినపడుతున్నారు. కొద్దిరోజుల క్రితం రాజీవ్‌చౌక్‌లో ప్రమాదాల్లో చాలామంది గాయపడ్డారు. పోతుగల్ రహదారిలో ఉన్న మార్కెట్‌లో రోడ్డుపైనే కూరగాయలు విక్రయిస్తున్నారు.

వారసంతతో ఇబ్బంది

మండలకేంద్రంలోని తెలంగాణ చౌక్ వద్ద వాహనాలు వేగంగా వెళ్తున్నాయి. కామారెడ్డి, సిద్దిపేట ప్రధాన రహదారి చౌరస్తా వద్ద దుబ్బాక వెళ్లే దారితోపాటు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లే మరో దారి ఉంది. ఇక్కడ ఎవరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదు. ప్రతి ఆదివారం ఇక్కడ నిర్వహించే వారసంతతో ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారు.

రహదారి ఆక్రమించి..

కొత్తబస్టాండ్ నుంచి రైతువేదిక వరకు రహదారిపై ఉన్న దుకాణ యజమానులు సామన్లను రోడ్డు ముందు పెడుతున్నారు. కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో 90 ఫీట్ల వెడల్పుతో సెంట్రల్ లైటింగ్, డివైడర్లతో రహదారిని ఆధునీకరించారు. పోతుగల్, సిద్దిపేట రూట్లలో రోడ్లపైనే ఆటోస్టాండ్లను పెడుతున్నారు. సిద్దిపేట రూట్‌లో వెళ్లే బస్సులను రోడ్డుపైనే ఆపుతుండటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది. రోడ్డుపై వ్యాపారాలు నిర్వహిస్తుండటం, ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే హడావుడి చేయడం పరిపాటిగా మారుతోంది. వారసంత రోజు ఒకే రూట్‌లో రాకపోకలు సాగించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

చర్యలు తీసుకోవాలి



రోజురోజుకూ పట్టణం విస్తరిస్తోంది. మాజీ మంత్రి కేటీఆర్ విస్తరణ పనులు చేపట్టి ఆధునీకరించినా నిబంధనలు పాటించడం లేదు. అధికారులు చొరవ తీసుకోవాలి. ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చూడాలి.

– శీలం స్వామి, ముస్తాబాద్

అవగాహన కల్పించాలి



కోట్లాది రూపాయలు వెచ్చించి చేసిన రోడ్డు పనులతో వాహనాలు వేగంగా వెళ్తున్నాయి. అదే సమయంలో అందరు నిబంధనలు పాటించేలా అధికారులు అవగాహన కల్పించాలి. ప్రమాదాలు జరిగి ఎంతో మంది ఇబ్బందులు పడ్డారు.

– సర్వర్‌పాషా, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటాం. సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. రోడ్లను ఆక్రమణలను తొలగించాలి. రహదారిపై వాహ నాలను పార్కింగ్ చేయొద్దు.

– శేఖర్‌రెడ్డి, ఎస్సై, ముస్తాబాద్

అమలుకాని హామీలతో కాంగ్రెస్ మోసం



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట: కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కేందుకు అమలుకాని హామీలిచ్చి రైతులను నిండా ముంచిందని జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపు మేరకు సిరిసిల్ల దీక్షకు వెళ్లే ముందు శనివారం ఆయన మాట్లాడారు. రూ.2లక్షల రుణ మాఫీ,రూ.500 బోనస్, రైతుబంధు, రూ.12 వేలు కౌలు రైతుకు ఇస్తామని మోసం చేశారని ఆరోపించారు. అకాలవర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులకు నష్ట పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చి ఆదుకోలేదన్నారు. ఎండిపోయిన పంటలకు ఎకరానికి రూ.25 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నాయకులు మధు, కిషన్, శంకర్‌నాయక్, సీత్యానాయక్, శంకర్, అనిల్, సురేశ్, సాయిలు, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగంపై అవగాహన

సిరిసిల్లకల్చరల్: వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకోవడంపై అవగాహన కోసం సోమవారం 2కే రన్ నిర్వహిస్తున్నట్లు స్వీప్‌నోడల్ అధికారి, అదనపు డీఆర్డీవో గొట్టె శ్రీనివాస్ తెలిపారు. కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతుందన్నారు. ఉదయం 6 గంటలకు పట్టణంలోని అంబేడ్కర్ సర్కిల్ నుంచి బతుకమ్మ ఘాట్ వరకు సాగే 2కే రన్‌లో అందరూ పాల్గొనాలన్నారు.

రైతులపై కేటీఆర్ మొసలి కన్నీరు



మాట్లాడుతున్న గౌస్

ఎల్లారెడ్డిపేట: పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు రైతుల గురించి పట్టించుకోని కేటీఆర్ ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ధర్నా చేస్తున్నారని డీసీసీ ఉపాధ్యక్షుడు షేక్ గౌస్ ప్రశ్నించారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. ఆరుగాలం శ్రమించి పంటలు పండించిన రైతులకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏనాడు మద్దతు ధర ఇవ్వలేదన్నారు. అంతేకాకుండా రైస్‌మిల్లర్లకు లబ్ధి చేకూర్చేందుకు కొర్రీల పేరుతో కోతలు పెట్టేవారన్నారు. ఇప్పుడు గగ్గోలు పెట్టిన బీఆర్ఎస్ నేతలను ఎవరూ నమ్మడం లేదన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం..



వీర్నపల్లి: మండలకేంద్రం నుంచి మద్దిమల్ల గ్రామానికి వెళ్లే దారిలో ఎండిన భారీ వృక్షం ప్రమాదకరంగా ఉంది. ఎప్పుడు కూలి ప్రమాదం జరుగుతోందనని వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. కొన్నినెలలుగా చెట్టుకొమ్మలు విరిగి పడుతున్నాయి. ప్రధాన రహదారి పక్కన ఉన్న వృక్షాన్ని తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు.

వన్యప్రాణుల దాహార్తి తీరేదెలా?

- నిరుపయోగంగా అటవీప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తొట్లు
- నీటికోసం జనవాసాలకు వస్తున్న వన్యప్రాణులు
- కుక్కలదాడిలో గాయపడుతున్న హైనం



నిమ్మపల్లిలో నిరుపయోగంగా నీటి తొట్టి



మరిమడ్లలో నీటికోసం వచ్చి బావిలో పడ్డ దుప్పి (ఫైల్)

కోనరావుపేట: గతనెల మండలంలోని మరి మడ్ల శివారు అటవీ ప్రాంతంలో తెల్లవారుజామున నీటి కోసం మూడు దుప్పిలు సమీపబావుల వద్దకు వచ్చాయి. వాటిని చూసి వేటకుక్కలు వెంట బడ్డాయి. పారిపోయే క్రమంలో ఓ దుప్పి ఓ వ్యవసాయ బావిలో పడింది. అది చూసిన గ్రామస్తులు అటవీ అధికారులకు సమాచారం అందించారు. ఎఫ్ఎస్‌వో అయూబ్‌ఖాన్, బీట్ అధికారి శ్రీశైలం చేరుకుని గ్రామస్తుల సహకారంతో దుప్పిని బయటకు తీసి అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు. గతనెల 11న గంభీరావుపేట మండలం దోసలగూడెంలో కుక్కలు తరమడంతో ఓ జింక కాలనీలోని ఓ ఇంట్లో దూరింది. గమనించిన యువకులు కుక్కలను వెళ్లగొట్టి జింకను కాపాడారు. ఎస్సై రామ్మోహన్, ఫారెస్ట్ అధికారి స్వప్న గాయపడిన జింకకు చికిత్స అందించి కరీంనగర్‌లోని డీర్‌పార్క్‌కు తరలించారు. ఇటీవల వన్యప్రాణులు వనాలు వీడి జనావాసాల్లోకి వస్తున్నాయి. వేసవి దృష్ట్యా అటవీ ప్రాంతాల్లో నీరు దొరక్కపోవడంతో గ్రామాల్లోకి వస్తున్నాయి. ఈ క్రమంలో కుక్కలు వాటి వెంటపడతుండగా పరుగులు తీస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో తునికాకు సేకరణకు అటవీప్రాంతానికి వెళ్లే కూలీలు ఇతర ప్రాణుల రక్షణ కోసం కుక్కలను వెంటబెట్టుకొని వెళ్తున్నారు. అడవుల్లో కనిపించే దుప్పులు, జింకలను తరమడంతో అవి ఊళ్లోకి పరుగులు తీస్తున్నాయి.

నిరుపయోగంగా నీటితొట్లు

అటవీప్రాంతాల్లో సంచరించే వన్యప్రాణులకు నీరందించేందుకు రెండేళ్ల క్రితం నీటితొట్లు, సాసర్లు ఏర్పాటు చేశారు. మరిమడ్ల సెక్షన్ పరిధిలో పది నీటి తొట్లు నిర్మించారు. కోనరావుపేట సెక్షన్ పరిధిలోని నిమ్మపల్లిలో నాలుగు నీటితొట్లు నిర్మించగా వాటిని కూలగొట్టారు. వట్టిమల్ల, వెంకటాపూర్ సెక్షన్ల పరిధిలో నీటివనరులు ఎక్కువగా ఉండడంతో వెంకటాపూర్ అటవీప్రాంతంలో రెండు నిర్మించారు. ఇక్కడ నిర్మించిన మల్కపేట రిజర్వాయర్‌లో సరిపడా నీరు అందుబాటులో ఉంది. వట్టిమల్లలోని నారాయణ చెరువు, మరిమడ్ల శివారులోని కొండం చెరువులో నీరు ఉండడంతో అక్కడా తొట్లు నిర్మించలేదని అటవీ అధికారులు పేర్కొన్నారు.

నిలిచిన నిర్వహణ చార్జీలు

అటవీ ప్రాంతాల్లో నిర్మించిన నీటితొట్ల నిర్వహణకు గతంలో నిధులు వచ్చేవి. మొదట్లో వీటి నిర్వహణ కోసం నెలకు రూ.10 వేల చొప్పున వచ్చేవి. గతేడాది నుంచి ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు నిలిచిపోయాయి. దీంతో అటవీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సాసర్లు వృథాగా ఉంటున్నాయి. నీటి వనరులు పుష్కలంగా ఉన్న ప్రాంతాల్లో వన్యప్రాణులకు నీటి కొరత లేదు. కానీ మిగతా ప్రాంతాల్లో ఎక్కువగా వన్యప్రాణులు నీటికోసం గ్రామాలకు వస్తూ వేటకుక్కలు, వేటగాళ్ల బారినపడుతున్నాయి.

దాహార్తి తీర్చాలి



అటవీ ప్రాంతాల్లో వన్యప్రాణుల దాహార్తి తీర్చాలి. వేసవి అడవి జంతువులు నీటిని వెతుక్కుంటూ గ్రామాలకు వస్తున్నాయి. ఇదే అదనుగా వన్యప్రాణులపై దాడులు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి అటవీ ప్రాంతాల్లో నీటి తొట్లు ఏర్పాటు చేయాలి.

– కుమ్మరి దిలీప్‌కుమార్, మరిమడ్ల

కుక్కలు దాడి చేస్తున్నాయి



నీటికోసం వస్తున్న జీవాలపై కుక్కలు దాడి చేస్తున్నాయి. వేసవిలో తునికాకు సేకరణకు అటవీ ప్రాంతాలకు వెళ్తున్న వారు రక్షణ కోసం కుక్కలను తీసుకెళుతున్నారు. దుప్పులను చూసి దాడులు చేస్తున్నా యి. అటవీప్రాంతాల్లో నీటి తొట్లను నింపేందుకు నిధులు రావడం లేదు.

– బాపురాజు, ఎఫ్ఎస్‌వో, వెంకటాపూర్

అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేటీఆర్



మొక్కు చెల్లిస్తున్న ఎంపీ బండి సంజయ్

- సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్

ముస్తాబాద్: పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. మండలంలోని నామాపూర్ మడేలేశ్వర స్వామి, పోతుగల్‌లో పెద్దమ్మ ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఉత్సవాల్లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. కేటీఆర్ మాట్లాడుతూ ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత వస్తుందన్నారు. ఎంపీపీ శరత్‌రావు, సింగిల్‌విండో చైర్మన్ బాపురావు, ఎంపీటీసీ బాలకిషన్, మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, మాజీ సర్పంచులు గౌతంరావు, పండరి, నాయకులు నాంపెల్లి రమేశ్, గీస శంకర్, రేపాక బాల్‌నర్స్ తదితరులున్నారు.

ఎంపీ బండి సంజయ్ పూజలు

పోతుగల్ పెద్దమ్మ ఆలయంలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. అంతకు ముందు ఆయనకు ముదిరాజ్ సంఘం నాయకులు స్వాగతం పలికి సన్మానించారు. బీజేపీ మండల అధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్, నాయకులు రెడ్డబోయిన గోపి, చీకోటి మహేశ్, అంజనేయులు, వరి వెంకటేశ్, కృష్ణ, సంతోష్‌రెడ్డి, మహేందర్, మీసశంకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలుచేయాలి



రైతుదీక్షలో పాల్గొన్న చల్మెడ లక్ష్మీనర్సింహారావు, జెడ్పీ చైర్‌పర్సన్ అరుణ, నాయకులు

వేములవాడ: పట్టణంలోని చల్మెడ నివాసంలో రైతు దీక్ష శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నర్సింహారావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలుచేయాలన్నారు. పంటల నష్టాన్ని అంచనా వేసి ఎకరాకు రూ.25 వేలు నష్టపరిహారం చెల్లించాలని, యాసంగిలో క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించాలని, రూ.2లక్షల రుణమాఫీ చేయాలన్నా రు. జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, ఎంపీపీలు బండ మల్లేశం, చంద్రయ్యగౌడ్, జెడ్పీటీసీలు మ్యాకల రవి, నాగం భూమయ్య, సెస్ డైరెక్టర్లు హరిచరణ్‌రావు, ఆకుల దేవరాజం, పార్టీ అధ్యక్షుడు గోసుకల రవి, దేవయ్య, కమలాకర్, సత్తిరెడ్డి, కందుల క్రాంతికుమార్, పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి, రాఘవరెడ్డి, కౌన్సిలర్లు మారం కుమార్, నిమ్మశెట్టి విజయ్, శేఖర్, నాయకులు నరేందర్, రవీందర్‌గౌడ్, తదితరులున్నారు.

రైతులపై బీఆర్ఎస్ కపట ప్రేమ



మాట్లాడుతున్న యెల్ల బాల్‌రెడ్డి

ముస్తాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణలో కరువు వచ్చిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం మాట్లాడారు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ కూలిపోతుందనే భయంతోనే నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం నీటిని కిందికి వదిలిన విషయం మరిచిపోవద్దన్నారు. ప్రకృతి తెచ్చిన కరువుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ముడిపెట్టడం బీఆర్ఎస్ నేతలకే చెల్లిందన్నారు. రైతులకు సాగు కష్టాలు తెచ్చిన ఘనత బీఆర్ఎస్ నాయకులదేనన్నారు. ఇప్పుడు రైతులపై కపట ప్రేమను ఒలకబోస్తున్నారని దుయ్యబట్టారు. నాడు ఎకరానికి రూ.10వేల పరిహారం ఇస్తామన్న హామీని బీఆర్ఎస్ నేరవేర్చలేదన్నారు. ఎంపీటీసీ శ్రీనివాస్, పట్టణాధ్యక్షుడు గజ్జెల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండం రాజిరెడ్డి, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు తలారి నర్సింలు, శీల ప్రశాంత్, రంజాన్ నరేశ్, తాళ్ల విజయ్‌రెడ్డి, భానుచందర్, కొంరయ్య, రాజు, రాజు, వెల్ముల రాంరెడ్డి, బాల్‌రెడ్డి, అనిల్, దశరథం, దేవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష తేదీల్లో మార్పు

సిరిసిల్లఎడ్యుకేషన్: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో 6నుంచి తొమ్మిదో తరగతి వరకు నిర్వహించాల్సిన వార్షిక పరీక్షల తేదీల్లో మార్పులు చేసినట్లు జిల్లా పరీక్షల నియంత్రణ సహాయ ,అధికారి వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం నుంచి నిర్వహించాల్సిన పరీక్షలను ఈనెల 15 నుంచి ప్రారంభించేందకు రాష్ట్ర పరీక్షల బోర్డు నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈనెల 22వరకు నిర్వహిస్తారని, విద్యార్థులు తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యాలు గమనించాలని సూచించారు.

రేషన్ బియ్యం పట్టివేత

చందుర్తి: వేములవాడ పట్టణం నుంచి చందుర్తి మండలం ఎన్గల్ రైస్‌మిల్లుకు రేషన్‌బియ్యాన్ని కారులో అక్రమంగా తరలిస్తుండగా చందుర్తి పోలీసులు శుక్రవారం అర్ధరాత్రి పట్టుకున్నారు. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాలు. వేములవాడ పట్టణానికి చెందిన రమేశ్ తన కారులో నాలుగు క్వింటాళ్ల బియ్యాన్ని రైస్‌మిల్లు యజమాని శ్రీని వాస్‌తో కలిసి తరలిస్తున్నారు. ఈక్రమంలో ఎన్గల్ శివారులో పోలీసులు పట్టుకున్నారు. బియ్యంతోపాటు కారును సీజ్ చేసినట్లు తెలిపారు.


రైతులను ఆదుకుంటాం



మాట్లాడుతున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సయ్య

ఎల్లారెడ్డిపేట:వడగండ్ల వర్షాలతో నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, పార్టీ మండలాధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేటలో శనివారం విలేకరులతో మాట్లాడారు. నష్టపోయిన రైతులను ఆదుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి ముందే ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. పొలంబాట పేరుతో చేపట్టిన యాత్రలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. గత ప్రభుత్వ హయాంలో వడగండ్లతో పంటనష్టపోయిన రైతులకు కనీసం పరిహారం ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఉపాధ్యక్షులు పందిళ్ల లింగంగౌడ్, నేవూరి రవీందర్‌రెడ్డి, నంది కిషన్, బండారి బాల్‌రెడ్డి, గుండాడి రాంరెడ్డి, రఫీక్, రావుల ముత్యంరెడ్డి, ఆంజనేయులు, శ్రీపాల్‌రెడ్డి, దొమ్మాటి రాజు, కిషన్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

బీజేపీ ఆవిర్భావ వేడుకలు



వేములవాడరూరల్ : వేడుకల్లో పాల్గొన్న నాయకులు

వేములవాడరూరల్: మండలంలోని ఆయా గ్రామాల్లో బీజేపీ ఆవిర్భావ వేడుకలను శనివారం నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో రూరల్ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి బీజేపీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అనంతరం టిఫిన్ బైక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శి రవికిషోర్, శేఖర్, మల్లికార్జున్, ఎగుర్ల అనిల్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండలకేంద్రంలో బీజేపీ కార్యాలయంలో మండల శాఖ అధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్ జెండా ఆవిష్కరించారు. బీజేపీ జిల్లా అధి కార ప్రతినిధి మల్లారపు సంతోష్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సంజీవ్, పట్టణాధ్యక్షుడు మహేందర్, ప్యాక్స్ డైరెక్టర్ గిరిధర్‌రెడ్డి, పాల్గొన్నారు.

బోయినపల్లిలో..

బోయినపల్లి: మండలకేంద్రంలోని బస్టాండ్‌లో బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అల్లాడి రమేశ్, నాయకులు తదితరులు ఉన్నారు.

కోనరావుపేట: మండలకేంద్రంలో బీజేపీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. మండలశాఖ అధ్యక్షుడు రాంచందర్, నాయకులు మోహన్, వెంకటి, శ్రీనివాస్‌రెడ్డి, లచ్చిరెడ్డి, సంజీవ్, రాజేందర్, శ్రీనివాస్, చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

వేములవాడరూరల్: వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లికి చెందిన దాసరి నర్సవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. మ్యా కల శ్రీనివాస్, గుడిసె పురుషోత్తం, సాగర్, తదితరులున్నారు.